నత్తనడకన భవన నిర్మాణ పనులు

- అసంపూర్తిగా దర్శనమిస్తున్న పల్లె దవాఖానాలు
- నిధులున్నా పనులు శూన్యం
- ఆయుష్మాన్‌కు ఆరోగ్యం కరువు



అల్లంవారిఘణపురంలో నిరుపయోగంగా ఉన్న చెల్పాక సబ్‌సెంటర్

ఏటూరునాగారం: మారుమూల గ్రామాల్లో గిరిజనులకు, పేద ప్రజలకు క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ ఆ రోగ్య మందిర్ పేరిట పల్లె దవాఖానాలను ప్రవేశపె ట్టింది. పనులు ప్రారంభించి నాలుగేళ్లు అవుతున్నా పనులు నత్తకు నడకనేర్పినట్లుగా ఉన్నాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో చేపట్టిన పనులు అసంపూర్తిగా కొట్టుమిట్టాడుతున్నాయి. ములుగు జిల్లా వ్యాప్తంగా ఐటీడీఏ పరిధి ఇంజనీరింగ్ విభాగం ద్వారా పనులు చేపట్టడానికి 35 పల్లె దవాఖాన భవనాలకు కేంద్రం నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. ఒక్కో భవనానికి రూ.16 లక్షలు కేటాయించింది. 2019లోనే టెండర్లు పూర్తి అయినప్పటికీ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించారు. నాలుగేళ్లు పూర్తి కావస్తున్నా పది భవనాలు మాత్రమే పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చాయి. మిగతా 25 భవనాలు మాత్రం అసంపూర్తిగా మిగిలిపోయాయి. కొన్ని భవనాలు మాత్రం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ రంగులు దిద్దినప్పటికీ బాత్‌రూమ్‌లు, విద్యుత్, నీటి సౌకర్యం పనులు ఇంకా చేపట్టలేదు. దీంతో భవనం పూర్తి అయినప్పటికీ వసతులు కల్పించకపోవడంతో భవనాలు వెలవెలబోతున్నాయి. ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నివేదికలను సంబంధిత ఐటీడీఏలోని వైద్య ఆరోగ్య శాఖకు అందించాల్సి ఉంది. కానీ అదేమి జరగడం లేదు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యాన్ని పరిశీలిస్తే ఇంజనీరింగ్ శాఖలోని నిధులు అధికారులు దేనికైనా వాడుకున్నారా... లేక పనుల పేరుతో సంబంధిత అధికారులు, కాంట్రా క్టర్ల చేతుల్లోకి వెళ్లాయా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏటూరునాగారం మండలంలోని అల్లంవారి ఘణపురం సమీపంలో చెల్పాక సబ్‌సెంటర్(పల్లెదవాఖాన) పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను ప్రారంభించాడు. కేవలం భవనం పూర్తిచేసి రంగులు వేసి చేతులు దులుపుకున్నాడు. భవనంలో ఉండాల్సిన కనీస వసతులు కూడా చేపట్టలేదు. దీంతో భవనంలో వైద్య సేవలకు ఉపయోగపడటం లేదు. ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె వైద్యానికి రూపం లేకుండా పోయింది. గ్రా మీణ ప్రాంతాల్లో కేవలం పీహెచ్‌సీ కేంద్రాల నుంచి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వైద్యం పొందాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని గిరిజనులకు అందుబాటులోకి తీసుకురావాలని పల్లె ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా నేషనల్ హెల్త్ మిషన్ అధికారులు, ఐటీడీఏ వైద్యాఆరోగ్యశాఖ అధికారుల సైతం పల్లె దవాఖానాలపై పర్యవేక్షణ కొరవడినట్లు దీని బట్టి చూస్తే అర్థం అవుతుంది.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

వెంకటాపురం(కె): మండలంలోని టేకులబోరు, రామచంద్రాపురం, ఆలుబాక, ఎదిర మొర్రవానిగూడెం గ్రామాల్లోని నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం దు స్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాన్ని జెడ్పీటీసీ పాయం రమణ 500 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ ఇన్‌చార్జ్‌లు పున్నం ఆంజనేయులు, మొ ర్రం రాజేష్, కనితి ముత్తయ్య, జయరాజ్, సంతోష్, శంకర్‌రావు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నాగులమ్మ సుంకు జాతర



నాగులమ్మ ఆలయం ఎదుట పూజలు నిర్వహిస్తున్న గిరిజన పూజారులు, వడ్డెలు



జాతరలో సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకిస్తున్న భక్తులు

- భారీగా తరలివచ్చిన భక్తులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మంగపేట: మండలంలోని లక్ష్మీనర్సాపురంలోని శ్రీ నాగులమ్మ ఆలయంలో గత నాలుగు రోజుల నుంచి కొనసాగుతున్న శ్రీ నాగులమ్మ సుంకు పండుగ (జాతర) శుక్రవారం రాత్రి ఊరేగింపుతో ముగిసింది. గురువారం రాత్రి 8 గంటల నుంచి 11.45 గంటల వరకు పండుగను ఆలయ ప్రధాన పూజారి(నాగులమ్మ ఉపాసకుడు) ఆలయ ట్రస్టీ బాడిశ రామకృష్ణ స్వామి, పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఎదురుగా ప్రత్యేక పూజలు నిర్వహించి ధాన్యం పోసి అమ్మవారి ఏల్పుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చత్తీస్‌గఢ్‌కు చెందిన నాగులమ్మ ఆలయ ఆదివాసీ(కోయ) పూజారి నాగుల శ్రీరాములు అమ్మవారికి సంబంధించిన డాలుగుడ్డ చరిత్రను రెండు గంటల పాటు వివరించారు. గురువారం రాత్రి రెండు గంటల వరకు సాగిన జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఆదివాసీ ధీంసా నృత్యాలు అలరించాయి. జాతర సందర్భంగా పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తనయుడు ధనసరి సూర్య, ఆదివాసీ నాయకులు మైపతి అరుణ్‌కుమార్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు నాగుల మ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం సాయంత్రం జాతర ముగింపు సందర్భంగా ఆదివాసీ గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామంలో శ్రీ నాగులమ్మ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని డోలు వాయిద్యాల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, వడెడ్లు సోడి సత్యం, ముయబోయిన శివ, పుల్లయ్య, ఈసం సమ్మక్క, కొర్స శ్రీకాంత్, చౌళం భవాని, కట్టం సమ్మక్క, తుర్స చిన్నబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామకృష్ణ, కొమరం ధనలక్ష్మి, పాపారావు, కుల పెద్దలు విష్ణుమూర్తి, రాజేశ్వరావు, ముసలయ్య, సాంబయ్య, రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



గోవిందరావుపేట: మాట్లాడుతున్న మంత్రి సీతక్క



ములుగు రూరల్: స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు



వెంకటాపురం(ఎం): మహేష్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గోవిందరావుపేట: మండలంలోని కోటగడ్డలో సీనియర్ పాత్రికేయుడు తుమ్మల కృష్ణారెడ్డి తండ్రి భిక్షంరెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం ఈ ఏడాది ఒక్కసారిగా నాలుగైదు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవడం జరుగుతుందన్నారు. ప్రజలు వేసవిలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధులు, చిన్నపిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండతీవ్రత అధికంగా ఉంటుందన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, చింత క్రాంతి, దాసరి సుధాకర్, జనార్దన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా శుక్రవారం మృతుడి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు బుర్ర సమ్మయ్య, ఎర్రబెల్లి గోపాల్‌రావు, చంటి భద్రయ్య, కూరెళ్ల రామాచారి, జాహీర్‌పాషా, బండ్ల రాజయ్య, చిర్ర వీరస్వామి, వెంకటేష్ ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

ములుగు రూరల్: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బండారు రమేష్ కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆర్థికసాయం అందించారు. శుక్రవారం మిత్రుడు రమేష్ కూతురు పేరున రూ. 50 వేలను పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి బాండ్‌ను అందించారు. ఈ సందర్భంగా తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన వారిని పలువురు అభినందించారు. ఆర్థికసాయం అందించిన వారిలో ఆరె విజేందర్, గంగాధర్, కొత్తపల్లి పోషన్న, శివరాజ్, రవి, వెంకటేశ్వర్లు, మార్క భాస్కర్, గాదె వేణు, కమలాకర్, గోవింద రాజేందర్, అమ్మ కుమార్, మల్లయ్య, రఘోత్తం, సదానందం, సతీం, కుమార్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన చిమ్మ రాజు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బాదం ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. శుక్రవారం రాజు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బండి మధు, రాజు, రవీందర్‌రావు, శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

ఐబీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

గోవిందరావుపేట: మండలంలోని లక్నవరం సరస్సు కింద అక్రమ సాగుదారులపై ఐబీ అధికారులు నిర్లక్ష్యం చేసున్నారని ములుగు జిల్లా సీపీఎం కా ర్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం రబీలో కోట కాల్వకు రొటేషన్ పద్ధతిలో 2200 ఎకరాలకు తైబందీ ఇస్తే అధికారుల నిర్లక్ష్యంతో అక్రమంగా మరో రెండు వేల ఎకరాలు కాస్తు చేస్తున్నారన్నారు. అక్రమసాగుకు ఐబీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని అన్నారు. ఈ నెల 28 నుంచి సరస్సులోకి నీళ్లను దయ్యాలవాగులోకి వదిలి పెడుతున్నారని, దీంతో తైబందీతో వేసిన కోట కాలువ కింద రైతుల పొలాలు భవిష్యత్‌లో ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా అధికారికంగా ఐబీ అధికారులు అక్రమ సాగుదారులకు నీళ్లను వదిలి పెడుతున్నారన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులపై చర్యలు తీసుకోవాలని, కోటకాల్వ రైతుల పంట పొ లాలను రక్షించాలని కలెక్టర్‌ని కోరుతున్నామన్నారు.

పది లీటర్ల గుడుంబా స్వాధీనం

చిట్యాల: మండలంలోని పాశిగడ్డతండ గ్రామానికి చెందిన లావుడ్య వనక్క గ్రామ శివారులో 10 లీటర్ల గుడుంబా, 250 లీటర్ల బెల్లంపానకం తయారు చేస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై శ్రావన్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాశిగడ్డ తండ శివారులో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా వనక్క అక్రమంగా గుడుంబాతో పాటు బెల్లంపానకాన్ని తయారు చేస్తుండగా పక్కా సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఆమె వద్ద ఉన్న 10 లీటర్ల గుడంబాను స్వాధీనం చేసుకుని, 250 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా గుడుంబా అమ్మినా, తయారు చేసినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది యాకయ్య, నవీన్, అస్లాం జానీ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు

భూపాలపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఐటీ ఈ మాస్టర్ కార్యాలయంలో ఎన్ఎస్‌డీఎల్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకంలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్‌లో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆయన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డిలు హాజరై శిక్షణ తీసుకుంటున్న మహిళలతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల రఘునాథ్‌రెడ్డి, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నంబర్‌లేని వాహనాలను సీజ్ చేస్తాం



చిట్యాల : చల్లగరిగలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై ఎండీ.శాఖాన్



టేకుమట్లలో..



వాజేడులో..

చిట్యాల: ట్రాక్టర్, జీపు, ద్విచక్ర వాహనాలతో పాటు ఎలాంటి వాహనాలైన నంబర్ లేకుండా రోడ్డుపై తిరిగితే అట్టి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని సెకండ్ ఎస్సై ఎండీ.శాఖాన్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని చల్లగరిగ శివారులో వాహనాల తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమవెంట అనుమతి పత్రాలు తెచ్చుకోవాలని అన్నారు. ట్రాక్టర్ యాజమానులు తప్పకుండా ట్రాక్టర్‌లకు నంబర్ ప్లేట్‌లు వేయించుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నెమ్మదిగా వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో నవీన్, అస్లాం జానీ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు

టేకుమట్ల: వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వాహనదారులను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించారు. అలాగే వాహనపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహన పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవిస్తాయని, దీంతో ఆర్థికంగా శారీరకంగా తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

వాహనాల తనిఖీ

వాజేడు: మండల పరిధిలోని కొంగాల క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. చంద్రుపట్ల క్రాస్‌వద్ద జాతీయ రహదారిపై పే రూరు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారుల బ్యాగులను సోదాలు చేశారు. ముఖ్యంగా నగదు తరలింపులపై దృష్టిని కేంద్రీకరించారు.

రోడ్డుపైనే కూరగాయల విక్రయం

- రైతుబజార్ లేక రైతుల ఇక్కట్లు



పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమీపంలో రహదారిపై కూరగాయలు విక్రయిస్తున్న రైతులు

భూపాలపల్లి: భూపాలపల్లి పట్టణంలో రైతు బజార్ లేకపోవడంతో రైతులు తాము పండించిన కూరగాయలు, పండ్లను విక్రయించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని కాటారం మండలం గంగారం నుంచి సుమారు 20 మంది రైతులు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశీంపల్లి, వేశాలపల్లి, గడ్డిగానిపల్లి, హ న్మకొండ జిల్లాలోని పరకాల, శాయంపేట మండలాల నుంచి ప్రతీ రోజు రైతులు వివిధ రకాల కూరగాయలు, పండ్లు తీసుకొని వచ్చి విక్రయిస్తుంటా రు. గంగారం గ్రామానికి చెందిన రైతులు భారీ ఎ త్తున ఆకుకూరలు తీసుకొని వచ్చి విక్రయిస్తుంటా రు. పట్టణ ప్రజలు ఎక్కువగా కూరగాయలను వీరి వద్దనే కొనుగోలు చేస్తుంటారు. అయితే రైతులు త మ పంటలను విక్రయించుకునేందుకు రైతు బజార్ లేకపోవడంతో చేసేది లేక రహదారుల పైనే విక్రయాలు జరుపుతున్నారు. వేసవిలో ఎండ వేడిమిని, వర్షాకాలంలో వానలో తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. మహిళలైతే బహిర్భూమికి వెళ్లేందుకు నా నా తిప్పలు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైతు బజా ర్ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..



మేము ఎక్కువగా ఆకుకూరలు పండిస్తాం. వ్యాపారం ఎక్కువగా జరుగుతున్నందున పండించిన వాటన్నింటిని ఇక్కడికి తీసుకొని వచ్చి విక్రయిస్తున్నాం. అయితే ఇక్కడ రైతుబజార్ లేకపోవడంతో రోడ్డు పక్కనే అమ్ముకోవాల్సి వస్తుంది. దీంతో లారీలు, బస్సులు వెళ్లే సమయంలో దుమ్ము ధూళి వస్తుంది. కనీస గూడులేకపోవడంతో ఎండాకాలం, వానాకాలంలో ఇబ్బంది ఎదుర్కొంటున్నాం.

\- ముల్కల శ్రీనివాస్, గంగారం, కాటారం మండలం

13న విగ్రహ ప్రతిష్ఠాపన



మాట్లాడుతున్న కల్యాణ్ శర్మ

రేగొండ(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి మండల కేంద్రంలో ఏప్రిల్ 13న గురుదత్త విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గణపతి సచ్చిదానందస్వామిచే నిర్వహించనున్నట్లు స్థానిక వేద పండితులు కల్యాణ్‌శర్మ శుక్రవారం తెలిపారు. మండలంలోని చిన్నకోడెపాకలో నిర్మించిన గురుదత్త ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గో రికొత్తపల్లి ప్రాంతంలో గురుదత్త పర్యటించిన ఆనవాళ్లకు గుర్తుగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆలయం ఆధ్యాత్మిక ప్రాంగణంగా మారనుందని తెలిపారు. కార్యక్రమంలో పండితులు చక్రవర్తిశర్మ, దిలీప్‌శర్మ, వామన్‌రావు, రాజేంద్రప్రసాద్, కమిటీ సభ్యులు బండారి సదానందం, సాదు మహేందర్, బొట్ల రాజ్య లక్ష్మి, కుమారస్వామి పాల్గొన్నారు.

వైద్యవృత్తి పవిత్రమైనది



భూపాలపల్లి రూరల్: వైద్యవృత్తి పవిత్రమైందని, వైద్యులు దైవంతో సమానమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవానం జిల్లా కేంద్రంలోని గణేష్‌చౌక్‌లో వైద్యులు దివ్య, కొరిమి రవితేజ ఏర్పాటు చేసిన ఆసుపత్రిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు పేదలను గుర్తించి సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, నాయకురాలు కొరిమి సుగుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్, స్థానిక వైద్యులు కిరణ్, ప్రధాన్, గోపీచంద్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఆలయ ప్రథమ వార్షికోత్సవం

గోవిందరావుపేట: మండల కేంద్రంలో గత ఏడాది నిర్మించిన శ్రీదుర్గ శివగణేశ సుబ్రహ్మణ్య వెంకటేశ్వరాంజనేయ సహిత సోపాన శ్రీగిరి మణికంఠ మందిరం ప్రథమ వార్షికోత్సవం శనివారం పరాశక్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీఎంకే గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక మాసంతో మార్చి 30న ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. వరంగల్ భద్రకాళీ పండితులు శేషు స్వామి మంత్రోచ్ఛరణలతో మొదటి వార్షికోత్సవ ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. శనివారం గణపతి పూజ స్వస్తీ పుణ్యాహవచనము, ఋత్విగ్వరణం అగ్నిస్థాపన, అయ్యప్పస్వామికి మిగతా దేవతలకు అభిషేకాలు, విశేష హోమాలు పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నాణ్యతగా నిర్మాణాలు చేపట్టాలి



ఏటూరునాగారం: ఐటీడీఏ ఇంజనీరింగ్ ద్వారా చేపట్టే పనులు నాణ్యతతో కూడినవి చేపట్టాలని మండల కాంగ్రెస్ పార్టీ చిటమట రఘు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ ఈఈగా బాధ్యతలను చేపట్టి వీరభద్రంను నాయకులు కలిసి స్వీట్ అందజేశారు. ఐటీడీఏ ద్వారా పనులు చేపట్టి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎల్లయ్య పాల్గొన్నారు.

చర్చిల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు



వెంకటాపురం(కె) : మండలంలోని ఆలుబాక, పాత్రాపురం, రామచంద్రాపురం, వెంకటాపురం, బోదాపురం చర్చిల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. అనంతరం పాస్టర్ లూక క్రీస్తు సిలువలో పలికిన ఏడు మా టలపై వివరించడంతో పాటు వాటి ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో కాంగాల ఇసాక్, మహేష విక్టోరియా, కూమారి, నిరోష, ఎలిజిబెత్, తదితరులు ఉన్నారు.

ఏప్రిల్ 2న జాబ్‌మేళా

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 2న జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చిన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లేస్‌మెంట్, కెరీర్ గైడెన్స్ సెల్, దిటైమ్స్ ప్రో వారి సౌజన్యంతో ఆక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, తదితర బ్యాంకుల్లో శాశ్వత ప్రాతిపాదికన నియామకాలు జరుగుతాయన్నారు. నిరుద్యోగులు ఏదైనా డిగ్రీ, బీటెక్ 50 శాతం మార్కులు కలిగి 1996 నుంచి 2003 మధ్య జన్మించిన 28 ఏళ్ల లోపు ఉన్నవారు అర్హులని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఉదయం 10.30గంటలకు బయోడేటా, అకడమిక్ సర్టిఫికెట్స్‌తో కళాశాలకు హాజరు కావాలని కోరారు. పూర్తి సమాచారం కోసం 9701913789, 8106764653 నంబర్లలో సంప్రదించాలని వివరించారు.

బెల్ట్‌షాపులు రద్దు చేయాలి



ఏటూరునాగారం: బెల్ట్‌షాపులను రద్దు చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నదనే పేరుతో అమాయకులపై ఎక్సైజ్‌శాఖ అధికారులు కేసులు పెడుతున్నారన్నారు. బెల్ట్‌షాపులను రద్దు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. సమావేశంలో ఆయూబ్, ఎల్లయ్య, రాధిక, వినయ్, భాగ్య, శ్రీనివాస్, మొండయ్య, గౌస్, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కుమార్

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన తడుక కుమార్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యాడు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.